క్లుప్తంగా

రన్ ఫర్ నేచర్ - సేవ్ ట్రీస్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న క్యాడెట్లు

ఏలూరు (టూటౌన్) : సర్ సీఆర్ రెడ్డి కళాశాల ఎన్‌సీసీ విభాగం, 19 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో 76వ ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా సమాజ అవగాహన కోసం రన్ ఫర్ నేచర్ - సేవ్ ట్రీస్ ర్యాలీ నిర్వహించారు. గత సోమవారం నుంచి నిర్వహిస్తున్న ఎన్‌సీసీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ యం నవీన్ కుమార్, ఎన్‌సీసీ కాడెట్స్ ఉదయం 8 గంటలకు ర్యాలీ చేశారు. కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ కేఎస్ విష్ణుమోహన్, ప్రిన్సిపాల్ కేఏ రామరాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏలూరు పోణంగి రోడ్డులోని రవితేజ అర్బన్ చైల్డ్ హోమ్‌లో హెచ్‌ఐవీ పాజిటివ్ పిల్లలకు కళాశాల ఎన్‌సీసీ విభాగం తరపున బస్తా బియ్యం, పండ్లు అందించారు. పలువురు ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.

26, 27 తేదీల్లో విజయవాడలో మహాధర్నా



ప్రదర్శన చేస్తున్న కార్మికులు

ఏలూరు (టూటౌన్): ఈ నెల 26, 27 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు పిలుపునిచ్చారు. ఏలూరు మార్కెట్ యార్డు కార్మికుల ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని, మోదీ, షా ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని కోరుతూ స్థానిక వీవీ నగర్ ఏరియాలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టే మహాధర్నా విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలన్నారు. కార్యక్రమంలో దూళ్ల వీరనాయుడు, ఘడసాల రమణ, పల్లి గంగరాజు, బి.వీరభద్రం, పాతాళ చిన్న అప్పారావు, సత్యనారాయణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా

- ఏలూరు రూరల్‌లో 5,873 మంది లబ్ధి
- రూ.19.32 కోట్ల రుణాల చెల్లింపు

ఏలూరు రూరల్ : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మహిళాలోకానికి బాసటగా నిలిచింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా డ్వాక్రా సంఘాలను బలోపేతం చేశారు. వైఎస్సార్ ఆసరా పథకం పేరుతో మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదిగేలా ఆర్థిక భరోసా కల్పించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇప్పటి వరకు మూడు విడతల్లో రుణాలు చెల్లించారు. కరోనా మహమ్మారి కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా సంఘాల రుణమాఫీ అమలు చేసి చూపించారు. 2019 ఎన్నికల నాటికి మహిళలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణం బాకీ గుర్తించి, ఇప్పటి వరకు మూడు విడతల్లో ఆయా సంఘాలకు రుణాలు చెల్లించారు. ఏలూరు రూరల్ మండల గ్రామాల్లో డ్వాక్రా సంఘాల సభ్యులు ఆసరా పథకం ద్వారా లబ్ధి పొందారు. 15 గ్రామాల్లో 5,873 మందికి సుమారుగా రూ.19,32,53,444 లబ్ధి చేకూరింది. ఇందులో రూ.10 వేలు నుంచి రూ.15 లక్షల వరకు లబ్ధి పొందిన సంఘాలు ఉండడం విశేషం. ఇందులో చాటపర్రు మహిళలు అత్యధికంగా రూ. 4,10,17,744, శ్రీపర్రు మహిళలు రూ. 3,65,93,368 అందుకున్నారు. ప్రభుత్వ మూడు విడతలుగా చెల్లించిన ఈ సొమ్ముతో సంఘాలు మరింత ఆర్థికంగా బలపడ్డాయి. విడతల వారీగా అందుకున్న మొత్తంతో సంఘం సభ్యులు పాలు, పెరుగు, చేపలు, మాంసం, కిరాణా, కుట్టు మెషీన్, పౌల్ట్రీ, సూపర్ మార్కెట్, పండ్లు, దుస్తుల వ్యాపారంతో పాటు కోళ్లు, గొర్రెలు, గేదెలు, ఆవులు లాంటి పశుపోషణ సైతం నిర్వహిస్తున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రజల జీవన విధానంలో మార్పు సంభవించింది. మహిళలకు ఆర్థిక భద్రత ఏర్పడింది. కుటుంబ పోషణలో భాగస్వాములవుతున్నారు. తమ పిల్లలను ఉన్నత విద్యావంతులను చేస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో సామాజిక అభివృద్ధి కనిపిస్తోంది.



మాదేపల్లిలో ఆసరా పొందిన డ్వాక్రా సంఘాల మహిళలు

గ్రామాల వారీగా డ్వాక్రా సంఘాలు పొందిన లబ్ధి

గ్రామం	లబ్ధిదారులు	మొత్తం రూ.ల్లో
చాటపర్రు	1,193	4,10,17,745
పైడిచింతపాడు	353	58,91,060
ప్రత్తికోళ్ళలంక	124	32,14,222
కోటేశ్వరదుర్గాపురం	242	87,49,481
కోమటిలంక	197	68,96,923
శ్రీపర్రు	1,037	3,65,93,368
పెదయాగనమిల్లి	139	49,10,490
గుడివాకలంక	755	2,33,17,385
జాలిపూడి	754	2,83,09,981
మల్కాపురం	525	1,52,50,206
మాదేపల్లి	554	1,91,02,583

మాట నిలబెట్టుకున్న సీఎం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మా సంఘం బ్యాంక్ నుంచి తీసుకున్న రుణం చెల్లిస్తున్నారు. ఒక్కొక్కరికీ సుమారు రూ.12 వేలు అందుకున్నాం. లేదంటే మేం చాలా ఇబ్బంది పడేవాళ్లం. కరోనా సమయంలో పనులు లేక తీవ్ర అవస్థలు పడ్డాం. కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఇలాంటి సమయంలో సీఎం విడతల వారీగా మా ఖాతాల్లో డబ్బు వేయడం సంతోషంగా ఉంది.

– సీహెచ్ రమాభారతి, వైఎస్ఆర్‌కాలనీ

సొంత వ్యాపారం చేసుకుంటున్నాం



బ్యాంకుల నుంచి తీసుకున్న రుణంతో సంఘం సభ్యులు అనేక మంది సొంత వ్యాపారాలు చేసుకుంటున్నాం. ఒకరు కిరాణా కొట్టు, మరొకరు బట్టల కొట్టు ఇలా ఎవరికి తెలిసిన వ్యాపారంతో వారు జీవనోపాధి పొందుతున్నారు. జగన్‌మోహన్ రెడ్డి మా సంఘం డబ్బులు చెల్లిస్తున్నందున మాకు ఎలాంటి భయం లేదు. ధైర్యంగా వ్యాపారం చేసుకుంటున్నాం.

– డి.శ్యామల, వెంకటాపురం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు శ్రీరామ్‌నగర్లోని క్యాంపు కార్యాలయంలో ఇటీవల 18వ డివిజన్‌లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతులు, ఫిర్యాదుల పరిష్కారంపై నాని అధికారులతో సమీక్షించారు. గడపగడప సమస్యలను ప్రాధాన్యతాంశంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేసిన డివిజన్లల్లో డిసెంబర్ 10 నుంచి క్షేత్ర స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తానని చెప్పారు. ఆయా డివిజన్లల్లో పర్యటిస్తూ అక్కడే సమీక్షించి ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయా లేదా అనేది స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు. అధికారులు అలసత్వం వహిస్తే సహించబోమన్నారు. సమీక్షలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, 18వ డివిజన్ ఇన్‌చార్జి ఇనపనూరి జగదీష్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, పీఓ కృష్ణమూర్తి, ఎంహెచ్ఓ మాలతి, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలి



డ్వామా పీడీ రాముకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ కోరారు. ఈ మేరకు శుక్రవారం డ్వామా పీడీ ఎ.రాముకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పనుల్లేని వ్యవసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ చట్టం ద్వారా అదనంగా పనులు కల్పించి వ్యవసాయ కూలీల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఉపాధి హామీ చట్టం పేదలకు వరంలా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని కొన్ని మండలాలలో పే స్లిప్పులు ఇవ్వకుండానే ఇస్తున్నట్టు బిల్లులు పెడుతున్నారని, ఇలాంటి అవినీతికి కొందరు మండల స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని విధుల నుంచి తొలగించాలని కోరారు. వీటిపై డ్వామా పీడీ రాము మాట్లాడుతూ అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మరో 10 రోజుల్లో ఉపాధి కూలీలకు బకాయి వేతనాలు విడుదల చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం, జిల్లా ఉపాధ్యక్షుడు తామా ముత్యాలమ్మ, ఎస్ మహంకాళీరావు, సహాయ కార్యదర్శి ఎం.సుధారాణి, జిల్లా నాయకులు ఎ.ప్రభాకర్, డి.దాసు, హోలీ మేరీ, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదం.. వైఎస్సార్ సీపీ బలం

ఎమ్మెల్యే ఆళ్ల నాని



మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: ప్రజల ఆశీర్వాదమే తమకు బలమని రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లోని విజయభేరి మోగించడం ఖాయమని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరులో 127వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 14వ డివిజన్‌లో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందిని సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో, నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నట్టు చెప్పారు. విలీన గ్రామాల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. విలీన గ్రామాల్లో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారానికి గోదావరి జలాలను తరలించే చర్యలు చేపట్టామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు ప్రజలను ఏ విధంగా దోచుకున్నాయో, ప్రజలందరికీ తెలుసునని గుర్తు చేశారు. నేడు అవినీతిరహితంగా వివక్షతకు తావులేకుండా అర్హతలే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. తొలుత కార్పొరేటర్ దారపు అనూష, పార్టీ నాయకులు దారపు తేజ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, వైస్ చైర్మన్ కంచెన రామకృష్ణ, కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

26న లింగపాలెంలో యాదవ యువగర్జన



యాదవ గర్జన పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్) : ఈ నెల 26న లింగపాలెంలో నిర్వహించే యాదవ యువగర్జనను విజయవంతం చేయాలని యాదవ యువసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాట్రు బాలకృష్ణ పిలుపు నిచ్చారు. స్థానిక నరసింహారావుపేటలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో యువగర్జన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26న లింగపాలెం ఎంఆర్‌ఓ కార్యాలయం ఎదుట ఉన్న తోటలో ఉదయం 9 గంటలకు యాదవ యువగర్జన నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల మంది యాదవులు హాజరవుతారని తెలిపారు. చింతలపూడి నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న యాదవులకు ఏఎంసీ చైర్మన్ పదవి కేటాయించాలని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా పరిధిలో ఒక ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను యాదవులకు కేటాయించాలని కోరారు. యాదవ యువగర్జనకు ముఖ్య అతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వరస్వామిని తొలిదర్శనం చేసుకునే సన్నిధి కిషోర్ యాదవ్ హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు నుంచి లింగపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో యాదవ యువజన నాయకులు కాట్రు విజయ్, మాగంటి మురళి, పెనుబోయిన మహేష్, మల్లిపూడి రాజు, చేకూరి భగవాన్, మాగంటి శ్రీను, సాయిల ఏసు, దండుబోయిన చంద్రమౌళి, టి.మురళి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	34	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	36	చిక్కుడు కాయలు	60-72
వంకాయలు (కాంతులు)	44	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	07-10
బెండకాయలు	32	కంద	60
పచ్చిమిర్చి	30	బీట్‌రూట్	40
కాకర కాయలు	26-30	కీరా దోస	44
బీరకాయలు	30-44	ఫ్రెంచ్‌బీన్స్	96
బీరకాయలు (పందిరి)	34	అల్లం	120
క్యాబేజీ	22	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	44	పాలకూర	10
దొండకాయలు	30	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	45-52	గోంగూర	06
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణీ	--
అనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	64
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	28

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	23
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	12
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	36
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	34

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	19
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	24
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	31
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	37
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4822	17
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	13
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	--
ఏలూరు -తిరుపతి	16.00	4830	24

అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ల స్వాధీనం

పెదవేగి : కొప్పులవారిగూడెం సమీపంలో ఏడో మైలు వద్ద ఉన్న దాబాలో అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు. విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్‌కు వచ్చిన సమాచారం ఆధారంగా దాబాపై దాడిచేయగా గృహ అవసరాలకు వినియోగించే ఏడు గ్యాస్ బండలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నామని రంజిత్‌కుమార్ తెలిపారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ బండల విలువ రూ.20,770 అని చెప్పారు. దాబా యజమాని, ద్వారకాతిరుమల మండలం దేవినేనివారిగూడెంనకు చెందిన చెరుకూరి మల్లికార్జునరావుపై 6ఏ, 71 చట్ట ప్రకారం కేసు నమోదు చేశామని ఆయన వివరించారు. ఈ తనిఖీలో సివిల్ సప్లై డీటీ ప్రమోద్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ప్రజలకు మంచినీటి సౌకర్యం మెరుగుపర్చేందుకు కృషి

పెదపాడు: ప్రజలు మంచినీటి సౌకర్యం మెరుగుపర్చేందుకు జలజీవన్ మిషన్ నిధులు రూ.36లక్షలతో ఓహెచ్ఎస్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీపీ బత్తుల రత్నకుమారి తెలిపారు. పెదపాడు మండలంలోని వడ్డిగూడెంలో రూ.36లక్షల వ్యయంతో ఓహెచ్ఎస్ఆర్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారితో కలిసి శంకుస్థాపన చేసారు. అనంతరం ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, ముంగర రమేష్, బత్తుల ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మైబాబు, చిరంజీవులు



కార్యక్రమంలో భాగంగా కరపత్రం ప్రదర్శిస్తున్న నాయకులు

ఏలూరు టౌన్: పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారం చేపట్టేందుకు ప్రజలంతా అండగా ఉండాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు అన్నారు. ఏలూరు 49వ డివిజన్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. డివిజన్‌లో రూ.18.50 కోట్ల సంక్షేమ పథకాల బోర్డును ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటూ మేలు చేస్తున్న సీఎం జగనన్నకు మనమతంతా అండగా ఉందామన్నారు. ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా అవినీతి రహిత పాలనతో ఇతర రాష్ట్రాలకు జగనన్న ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు మాట్లాడుతూ నవరత్న పథకాలను పక్కాగా అమలు చేస్తూ 98 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని వివరించారు. ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాని సారథ్యంలో ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మహిళా అధ్యక్షురాలు తుమరాడ స్రవంతి, కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు రమేష్, మహిళా సమాఖ్య టూటౌన్ అధ్యక్షురాలు అమీనా అన్సారీ, సచివాలయ ఉద్యోగులు, పార్టీ నాయకులున్నారు.

కొల్లేరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యం

ఏలూరు రూరల్ : రానున్న ఎన్నికల్లో కొల్లేరు గ్రామాల్లో మరోసారి వైఎస్సార్ సీపీ విజయదుందుభి మోగించనుందని కొల్లేరు నాయకుడు, మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు అన్నారు. శుక్రవారం ఏలూరు రూరల్ మండలం గుడివాకలంకలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్ పరివేక్షణలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కూడలిలో ఏర్పాటుచేసిన సభలో రామారావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కృషితో ప్రభుత్వం కొల్లేరు గ్రామాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి కొల్లేరు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. తేరా ఆనంద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లోనూ గుడివాకలంక ప్రజలు మరోసారి కొఠారు అబ్బయ్యచౌదరిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాలుగురోడ్ల సెంటర్‌లో పార్టీ జెండా ఎగరవేశారు. ఎంపీటీసీ మోరు రజని, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, బొద్దు సతీష్, మాదేపల్లి సర్పంచ్ కొరపాటి శ్రీరామ్ ప్రభుదేవ్, మోషే, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

రైతన్నలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

దెందులూరు : అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం జరిగిందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా ఉన్నారని ఏ విధమైన నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం దెందులూరు, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే రైతులతో మాట్లాడారు. అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం తడిచినా, మొలకెత్తినా ప్రభుత్వం కొంటుందన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న రైతులు అధైర్యపడవద్దన్నారు. సీఎం జగనన్న రైతు పక్షపాతి అని అందరికీ తెలిసిందేనన్నారు. అన్నదాతలకు ఏ విధమైన నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని, ధాన్యం తడిచినా, మొలకెత్తినా చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆవేదన చెందవద్దని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.

మంచినీటి సమస్యల పరిష్కారానికి ట్యాంకుల నిర్మాణం

పెదపాడు: ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణంతో ప్రజలకు మంచినీటి సమస్య తీరనుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడులోని ప్రజలకు సక్రమంగా నీరు అందించేందుకు కొక్కిరపాడు ఎస్సీ ఏరియాలో జల జీవన్ పథకంలో భాగంగా రూ.26లక్షల వ్యయంతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేపట్టనున్నారని చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల హైవే నుంచి కొక్కిరపాడు వెళ్లే రహదారిని అభివృద్ధి చేశామన్నారు. గ్రామంలో రెండు సచివాలయాలు, రెండు ఆర్‌బీకేలు, 2 వెల్‌నెస్ సెంటర్లు నిర్మించామన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని బలపర్చాల్సిన అవసరముందని ఆయన చెప్పారు.